క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం: మండలంలోని వల్లెర వారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మార్గశిర మాసం మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు.

పరామర్శ


వెంకటసుబ్బన్నను పరామర్శిస్తున్న రఘురామిరెడ్డి

మైదుకూరు: మైదుకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్ఎఫ్ దండు సుబ్బయ్యను శనివారం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పరామర్శించారు. మంగళవారం సుబ్బయ్య తల్లి వెంకటసుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన ఇంటి వద్దకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సుబ్బయ్యను, ఆయన తండ్రి వెంకటసుబ్బన్నను పరామర్శించి వెంకటసుబ్బమ్మ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మూలే సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్: విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని గీతాంజలి హైస్కూల్ వ్యవస్థాపకుడు శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో శనివారం శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ సేవలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రేయా రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

ప్రొద్దుటూరు: మండలంలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామచంద్ర మిషన్ సభ్యుడు పి.బాబు రెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేయడం అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక సాధనమే కాదని, శారీరక, మానసిక శాంతి, వ్యక్తిగత అభివృద్ధి మెరుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సిద్ధేశ్వరరావు, కళాశాల ఏఓ రజనీకాంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్ శనివారం రాత్రి మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేరాలు, కేసుల నమోదు, పరిష్కారం గురించి ఆరాతీశారు. అనంతరం రికార్డ్స్‌ను పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి, ప్రమాదాల గురించి సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డిని విచారించారు. సాధారణ తనిఖీలో భాగంగా డీఎస్పీ వచ్చారని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్‌గా గురివిరెడ్డి

చాపాడు: కర్నూలు – కడప(కేసీ) కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్‌గా చాపాడు మండలం లక్ష్మీపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ద్వార్శల గురివిరెడ్డి ఎన్నికయ్యారు. శనివారం నంద్యాలలోని కేసీ కెనాల్ డివిజనల్ కార్యాలయంలో కేసీ కెనాల్ పీసీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాలకు చెందిన 14 మంది డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌లు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బుడ్డా రామలింగారెడ్డి, వైస్ చైర్మన్‌గా ద్వార్శల గురివిరెడ్డిలను ఎన్నుకున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం

మైదుకూరు: ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం విభాగం ప్రతినిధి సీహెచ్ బాలయ్య అన్నారు. శనివారం మండలంలోని నంద్యాలంపేట క్లస్టర్ పరిధిలోని బసవాపురం గ్రామానికి చెందిన రైతులు కె.సుబ్బారెడ్డి, కె.లక్ష్మీదేవి పొలాల్లో సాగు చేసిన పలు పంటలను ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధి బాలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమి సంహారక మందులను, రసాయనిక ఎరువులను వదిలేసి ప్రకృతి వ్యవసాయ విధానమైన జీవామృతాలను వినియోగించాలని సూచించారు. దీని వల్ల పెట్టుబడి కంటే ఎక్కువ ఆదాయంతో పాటు ఆరోగ్యకరమైన ఫలసాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం రైతులతో జీవామృతాన్ని తయారు చేయించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జన హృదయ నేత వైఎస్ జగన్


ప్రొద్దుటూరు: జిల్లా ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు


పోరుమామిళ్ల: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నాయకులు


బద్వేలు అర్బన్ : వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ, నాయకులు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి
- ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు


ప్రొద్దుటూరు రూరల్ : విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న మల్లేల ఝాన్సీరాణి, మల్లేల రాజారాంరెడ్డి


ప్రొద్దుటూరు : కల్లూరులో..

ప్రొద్దుటూరు: జన హృదయ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని, ఆయన పాలన ఎప్పటికీ గుర్తుండిపోతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. జగన్ పుట్టిన రోజు పురస్కరించుకుని శనివారం స్థానిక పెన్నానది ఒడ్డున ఉన్న విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో వృద్ధులచేత కట్ చేయించి వారికి రాచమల్లు తినిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, జెడ్పీ చైర్‌పర్సన్ జేష్టాది శారద, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో..

వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో శనివారం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాచమల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్‌వాడీ అసోసియేషన్ విభాగం జిల్లా అధ్యక్షురాలు కోనేటి సునంద, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ కుమార్‌రెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, అక్బర్ పాల్గొన్నారు.

కల్లూరులో..

మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం వేడుకలు నిర్వహించారు.

చంద్రబాబువి మోసపూరిత మాటలు

పోరుమామిళ్ల: వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున ప్రజలకు అందించగా, చంద్రబాబు మోసపూరిత మాటలతో మభ్య పెడుతున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, ఆప్కాబ్ మాజీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సింగమాల వెంకటేశ్వర్లు, రాజీవ్‌బాషా పాల్గొన్నారు.

అమెరికాలో..

అమెరికాలోని చార్లెట్‌లో ఎన్నారై సంజీవరెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పీఆర్ఆర్‌డీ మాజీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. శనివారం చార్లెట్‌లో వైయస్ అభిమానులు భారీగా జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. వెంకట రంగారెడ్డి, సంజీవ, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ, సిద్దారెడ్డి, మధుకర్, శివారెడ్డి, బాజీ ఎస్, సందీప్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు దిక్సూచి జగనన్న

బద్వేలు అర్బన్: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు దిక్సూచిగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక నెల్లూరు రోడ్డులోని భూదేవి, శ్రీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ నగర విభాగం రాష్ట్ర అధ్యక్షులు బంగారుశీనయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శులు పోలిరెడ్డి, యద్దారెడ్డి, పుత్తాశ్రీరాములు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

రూరల్ పరిధిలో..

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం బయనపల్లె గ్రామంలోని వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. బి.రామసుబ్బారెడ్డి, చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అట్లూరు క్రాస్‌రోడ్డులో..

అట్లూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం మండల కన్వీనర్ ముడమాల ప్రకాశ్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముడమాల బాలమునిరెడ్డి, మాజీ అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు రాజోలు సుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఆర్వీ సుబ్బారెడ్డి, శ్రీరాములు, బ్రహ్మానందరెడ్డి, చిన్నమునిరెడ్డి, శివచంద్రారెడ్డి, రమణయ్య, గంగయ్య, గంగిరెడ్డి, సుబ్బరాయుడు, తిరుపాల్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

టంగుటూరులో..

రాజుపాళెం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు టంగుటూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముడియం గౌతం రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. గోనా వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘురామిరెడ్డి, ఇమ్మారెడ్డి నరసింహా రెడ్డి, వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.

వెల్లాలలో..

మండలంలోని వెల్లాల గ్రామంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.

బ్రహ్మంగారిమఠం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

దమ్మున్న నాయకుడు జగన్

ఖాజీపేట : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దమ్మున్న నాయకుడని వైఎస్సార్‌సీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా దుంపలగట్టులో కేక్ కట్ చేశారు.

ఖాజీపేట బస్టాండ్ కూడలిలో..

ఖాజీపేట బస్టాండ్ కూడలిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలం వైఎస్సార్ సీపీ కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ అధ్యక్షుడు పీవీ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డీఎల్ శ్రీనివాసులు రెడ్డి, పత్తూరు ఎంపీటీసీ రాముడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, వేమారెడ్డి, సిద్ధారెడ్డిపాల్గొన్నారు.

త్రిపురవరంలో..

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజును త్రిపురవరంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వినోద్ కుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, బాలకృష్ణారెడ్డి, అయ్యప్పరెడ్డి, గంగన్నయాదవ్, కొండయ్యయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రొద్దుటూరు రూరల్ : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని ఖాదరబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, ఉర్దూ పాఠశాలలో, తాళ్లమాపురం పంచాయతీ మూలవారిపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేల రాజారాం రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ గోపాల్ యాదవ్, మాజీ వార్డు మెంబర్ బాషా పాల్గొన్నారు.

చాపాడు మండలంలో..

చాపాడు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను శనివారం చాపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చాపాటి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతురాజు ఆధ్వర్యంలో చాపాడులోని నాలుగు రోడ్ల కూడలిలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సీవీ సుబ్బారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శివ, మాజీ ఎంపీటీసీ మహేష్‌యాదవ్, జమాల్, అన్నవరం సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పడమర అనంతపురంలో..

మండలంలోని పడమర అనంతపురం గ్రామంలో శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సీవీ సుబ్బారెడ్డి,జయరామిరెడ్డి, జీవీ సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

తూర్పు అనంతపురంలో..

మండల పరిధిలోని తూర్పు అనంతపురం గ్రామంలో శనివారం రాత్రి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వేంపల్లి ఈశ్వర్‌రెడ్డి, వీరారెడి, కల్లూరు ఓబుళరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సాకేత్ పాల్గొన్నారు.

బి.కోడూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బి.కోడూరులో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, జెడ్పీటీసీ దావీదు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. అంకనగొడుగునూరులో మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, కె.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రభలవీడు సర్పంచ్ జయరామిరెడ్డి, రామకోటి, పోలిరెడ్డి, వెంకటసుబ్బయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : మండలంలోని బాలమ్మసత్రంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు : దువ్వూరు సెంటర్‌లో శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, బొంతపల్లి వెంకటసుబ్బారెడ్డి, వీవీ స్వామి, సంగన హరినాథరెడ్డి, బొమ్మిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేష్టాది రఘు, పాల్గొన్నారు.

గోపవరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పి.పి.కుంటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, చల్లానరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, శ్రీరాములు, సుందర్‌రామిరెడ్డి, బద్వేలు మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్ పాల్గొన్నారు.

కలసపాడు : స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, నారాయణయాదవ్, సుదర్శన్, రాజశేఖర్‌రెడ్డి, కడపరమణారెడ్డి, రాంబాబు, నారాయణరెడ్డి, పగిడిథామస్, సింగరయ్య, మస్తాన్‌వలి, జయన్న, నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని రాస్ వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రమేష్‌యాదవ్ సహకారంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.

జనరంజక పాలన అందించిన జగన్

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనను అందించారని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కొనియాడారు. శనివారం మైదుకూరులో రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ మాజీ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, చాపాడు, దువ్వూరు, బి.మఠం ఎంపీపీలు లక్ష్మయ్య, జయచంద్రారెడ్డి, వీరనారాయణరెడ్డి, మైదుకూరు వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు రవికుమార్, కిరణ్మయి, పార్టీ మాజీ అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య పాల్గొన్నారు.


కాశినాయన: పండ్లు పంపిణీ చేస్తున్న విశ్వనాథరెడ్డి


అట్లూరు క్రాస్‌రోడ్డులో...


కలసపాడులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


చాపాడు: వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో నాయకులు


బి.కోడూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


దువ్వూరు: మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో ఎంపీపీ జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు


రాజుపాళెం: కేక్ కట్ చేస్తున్న గౌతంరెడ్డి తదితరులు


ఖాజీపేట : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమర్ జవాన్ స్థూపాన్ని ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ సైనికులు

ప్రొద్దుటూరు కల్చరల్: యుద్ధంలో మరణించిన అమర సైనికుల త్యాగానికి గుర్తుగా పట్టణంలో అమర్ జవాన్ స్థూపాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ డిఫెన్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి వినతి పత్రం అందచేశారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో అనేక మంది సైన్యంలో చేసి దేశ సేవ చేస్తున్న వారు అనేక మంది ఉన్నారని తెలిపారు. యుద్ధంలో పాల్గొని అమరులైన సైనికుల త్యాగాన్ని గుర్తించి కొర్రపాడు రోడ్డు రింగు రోడ్డు కూడలిలో అమర్ జవాన్ స్థూపం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మాజీ సైనికుల కోసం కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని కోరారు. డిఫెన్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్‌రెడ్డి, సెక్రటరీ గురప్ప, ట్రెజరర్ శంకర్‌రెడ్డి, నారాయణ స్వామి, నరేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యం గొప్పది


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నారాయణరెడ్డి, ఇస్మాయిల్, అహ్మద్‌హుసేన్ తదితరులు

ప్రొద్దుటూరు కల్చరల్ : తెలుగు సాహిత్యం గొప్పదని మాజీ ఎమ్మెల్సీ సి.నారాయణ రెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌బీ మెమోరియల్ హైస్కూల్‌లో శనివారం ఎస్.దస్తగిర్ సాహెబ్ 9వ వర్ధంతి సభ నిర్వహించారు. ఎస్‌డీఎస్ సేవా సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ పోలవరపు శంకరయ్య నాయుడు రచించిన అభిజ్ఞాన శాకుంతలం, ఖలందర్ రచించిన వసంతసేన చారుదత్తం పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మహాకవి కాళిదాసు సంస్కృతంలో రచించిన అభిజ్ఞాన శాకుంతలంను రచయిత తెలుగులోకి అనువదించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత జడ్జి ఎస్.ఇస్మాయిల్, బ్యాంకు మేనేజర్ ఎస్.ఖాజా మైనోద్దీన్, ఎస్‌బీ మెమోరియల్ హైస్కూల్ కరస్పాండెంట్ అహ్మద్‌హుసేన్, అధ్యాపకుడు సిద్దారెడ్డి, సాహితీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


ఎమ్మెల్సీని సత్కరిస్తున్న సింగమాల వెంకటేశ్వర్లు

పోరుమామిళ్ల: ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని శనివారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగమాల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నియమించారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు కృతజ్ఞతలు తెలిపారు.

డోర్ డెలివరీని సద్వినియోగం చేసుకోండి

బద్వేలు అర్బన్: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన కార్గో రవాణా డోర్ డెలివరీ సేవలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ ఆర్. కన్యాకుమారి తెలిపారు. డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా శనివారం బస్టాండు ఆవరణలోని పార్శిల్ సరీ్వసు కార్యాలయం వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఆర్టీసీలో కార్గో సేవలు ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొన్న సంస్థ మరో అడుగు ముందడుగు వేసి డోర్ డెలివరీ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.

క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి



విజేతలకు షీల్డ్ అందజేస్తున్న డీఎస్పీ భక్తవత్సలం, ప్రిన్సిపాల్ అశోక్ బాబు

ప్రొద్దుటూరు కల్చరల్: క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని డీఎస్పీ భక్తవత్సలం పేర్కొన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కడప రీజనల్ స్థాయి 27వ ఇంటర్ పాలిటెక్నిక్ బాలుర స్పోర్ట్స్, గేమ్స్ పోటీలలో గెలుపొందిన వారికి శనివారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమే అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ జింకా అశోక్‌బాబు మాట్లాడుతూ చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. చెస్, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, హైజంప్, లాంగ్‌జంప్, బ్రాడ్‌జంప్, ట్రిపుల్ జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో తదితర పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. వ్యక్తిగత విభాగం, ఓవరాల్ చాంపియన్‌షిప్ విజేతలుగా ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, క్రీడల విభాగంలో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను పులివెందుల లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఆర్‌సీపీఈ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు

బద్వేలు అర్బన్: స్థానిక సిద్దవటం రోడ్డులోని చికెన్ దుకాణాల వద్ద అపరిశుభ్రత వాతావరణం సృష్టించడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. చికెన్ దుకాణాల వద్ద అపరిశుభ్రత వాతావరణంపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో శనివారం ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ దుకాణాల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ చేసే సమయంలో వ్యర్థాలు కింద పడటం వలన అపరిశుభ్రత, దుర్వాసన వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యాపారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చికెన్ దుకాణాల వద్ద డ్రైనేజీ కాలువలపై అక్రమ నిర్మాణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, వాటిని తక్షణమే స్వచ్ఛందంగా తొలగించాలని వ్యాపారులకు సూచించారు. అలాగే తోపుడుబండ్ల వ్యాపారస్తులు డస్ట్‌బిన్లు ఇచ్చినప్పటికీ రోడ్లపైనే చెత్త వేస్తున్నారని, ఇకపై రోడ్ల మీద, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.